
దైవసన్నిధానంలో చండీ హోమంలో మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ


శ్రీనగర్ కాలనీ భ్రమరాంబికా దేవి ఆలయంలో పూర్ణాహుతి వేడుకలను నిర్వహిస్తున్న వేద పండితులు

అసుర సంహారిణి మహిషాసుర మర్దిని

- వేడుకగా కొనసాగిన నవరాత్రోత్సవాలు
- అమ్మవారి దర్శనాలతో పులకించిన భక్తులు

బంజారాహిల్స్: దసరా శరన్నవరాత్రి మహోత్సల్లో భాగంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో తొమ్మిది రోజుల నిర్వహిస్తున్న చండీ పారాయణాలు, చండీ హోమాల్లో భాగంగా వేద పండితులు జ్యోతిశ్చంద్ర శర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి వేడుకలను వైభవంగా సాగాయి. ఫిలింనగర్ దైవసన్నిధానంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మహిషాసుర మర్దినిగా ఫిలింనగర్ దైవసన్నిధానం అమ్మవారు


మహిషాసుర మర్దినిగా మాగంటి కాలనీ విజయ కనకదుర్గా దేవి అమ్మవారు


మహిషాసుర మర్దినిగా బంజారాహిల్స్ కనకదుర్గా దేవి అమ్మవారు


మహిషాసుర మర్దినిగా శ్రీనగర్ కాలనీ భ్రమరాంబికా దేవి అమ్మవారు


మహిషాసురమర్దినిగా అలంకారంలో పర్వతవర్ధిని దేవి

మహిషాసుర మర్దినిగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి



బంజారాహిల్స్: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి శుక్రవారం మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. లోక కంటకుడైన మహిషాసురిడిని సంహరం చేసిన మహోగ్ర రూపం ఇదని, మహిషాసుర సంహరం జరిగిన రోజునే మహర్నవమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తెలిపారు. ఈ రోజున చండీదేవిని పూజించిన వారికి శత్రుభయం ఉండదని అన్నింటా విజయం కలుగుతుందని తెలిపారు.


అమ్మవారి పూజల్లో కాంగ్రెస్ నేత ధనరాజ్ రాథోడ్


అమ్మవారి పూజల్లో ఎన్ఎస్‌యూఐ నేత జీవన్ రాథోడ్

సీఎంను కలిసిన కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి



రహమత్‌నగర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ తీరుపై, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గూర్చి తనను సీఎం అడిగి తెలుసుకున్నట్లు సీఎన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షులు రోహిణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విజయదశమి ప్రజల్లో వెలుగులు నింపాలి

లిబర్టీ: విజయదశమి పర్వదినం ప్రజల్లో వెలుగు నింపాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి అన్నారు. చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని ఆయన గుర్తు చేశారు. దసరా పర్వదినం పురస్కరించుకొని ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటి ఆశలతో కొత్త కాంతులతో విజయ దశమి రోజున రాష్ట్ర ప్రజలకు విజయం చేకూరాలని అన్ని వర్గాల ప్రజలు విజయ పథంపై నడవాలని ఆయన ఆకాంక్షించారు.

కార్పొరేటర్ ప్రత్యేక పూజలు


అమ్మవారిని దర్శించుకుంటున్న వెల్దండ వెంకటేష్

ఫిలింనగర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ రోడ్డునెంబర్-5 దుర్గాభవానీ నగర్, గురుబ్రహ్మ నగర్‌లతో పాటు వివిధ బస్తీల్లో కొలువుదీరిన అమ్మవారిని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తజనం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోరబండలో రతన్‌టాటాకు ఘన నివాళి


నివాళులు అర్పిస్తున్న అజహరుద్దీన్, బాబా ఫసియుద్దీన్‌లు

రహమత్‌నగర్ (బోరబండ): ప్రముఖ భారత వ్యాపారవేత్త రతన్ టాటా మృతి బాధాకరమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ మహ్మద్ అజహరుద్దీన్ వాపోయారు. మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం బోరబండ తుర్రేబాజ్‌ఖాన్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సంతాప సభలో రతన్ టాటా చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూ రతన్ టాటా తన వ్యాపార సంస్థల్లో లక్షలాది మందిని భాగస్వామ్యం చేసి ఉన్నతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. తెలంగాణ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ అసదుద్దీన్‌తో పాటు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బతుకుమ్మ కానుకల పంపిణీ

దసరా పండుగ సందర్భంగా కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు కానుకలను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహరుద్దీన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. స్పోర్ట్స్ సెల్ చైర్మన్ అసదుద్దీన్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, నరసింహ, కాసుల మహేష్‌గౌడ్, దేవేందర్, ఆనంద్, లఖన్ నాయక్‌లతో పాటు మహిళా నాయకులు పాల్గొన్నారు.

డిపాజిట్ చేస్తానంటూ రూ.20 వేలుతో పరారీ

వెంగళరావునగర్: డిపాజిట్ చేస్తానని వ్యక్తి నుంచి రూ.20 వేలు తీసుకుని పరారైన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఎల్లారెడ్డిగూడకు చెందిన రాజు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. గతనెల 23న మధురానగర్ మెట్రో వద్ద ఉన్న ఎస్‌బీఐకి వెళ్ళి రూ.20 వేలు డిపాజిట్ చేయడానికి క్యూలో నిల్చున్నాడు. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తనకు రూ.20 వేలు నగదు కావాలని, ఆన్‌లైన్‌లో మీ అకౌంట్‌కు పంపుతానన్నాడు. నిజమని అతనికి రాజు నగదు ఇచ్చాడు. ఆగంతకుడు నగదు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్టుగా నమ్మించాడు. అయితే నగదు రాలేదు. 24 గంటల్లో వస్తాయని చెప్పి వెళ్ళిపోయాడు. శుక్రవారం వరకు చూసినా రాలేదు. బాధితుడు మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యాభర్తలపై దాడి

వెంగళరావునగర్ : యువకుడిని కొట్టవద్దన్నందుకు భార్యాభర్తలపై దాడి చేసిన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఆర్తి పండిట్, మహేష్ పండిట్ అనే దంపతులు రహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈనెల 8వ తేదీన అదే ప్రాంతానికి చెందిన మురళీ అనే వ్యక్తి యువకుడిని బెదిరిస్తూ కొట్టాడు. ఇది చూసిన ఆర్తి అతనిని వారించింది. దీంతో ఆగ్రహించిన మురళీ ఆమెను దుర్భాషలాడాడు. దీంతో ఆమె భర్త వచ్చి అతడిని నిలదీయగా భార్యాభర్తలపై దాడికి దిగాడు. ఈ సంఘటనలో భార్యాభర్తలకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ సంబంధానికి కారణమని..

మహిళపై దాడి.. వ్యక్తిపై కేసు నమోదు

వెంగళరావునగర్ : తన భార్య మరొకరితో అక్రమ సంబంధం పెట్టుకోడానికి స్నేహితురాలే కారణమంటూ ఓ వ్యక్తి మహిళపై దాడి చేసిన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... టి.లక్ష్మి వంట పనులు చేస్తూ జవహర్‌నగర్‌లో నివాసం ఉంటుంది. మంగళవారం రాత్రి ఆమె స్నేహితురాలి భర్త భద్ర లక్ష్మికి ఫోన్ చేసి తన భార్య వేరే యువకుడితో అక్రమ సంబంధం పెట్టుకుందని, దానికి నీ వే సహాయం చేస్తున్నావంటూ దుర్భాషలాడాడు. ఆ మరుసటి రోజు కూడా లక్ష్మి ఇంటికి వచ్చి ఆమె ఫోన్ తనిఖీ చేయడంతోపాటు ఆమెపై దాడికి పాల్పడ్డాడు. అంతేగాకుండా లక్ష్మిని చంపుతానంటూ బెదిరించి వెళ్ళాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సెల్ ఫోన్ చోరీ

కాచిగూడ: హైదర్‌గూడలోని క్రోమో షోరూమ్‌లో ఓ గుర్తు తెలియని వ్యక్తి డిస్‌ప్లేలో పెట్టిన రూ.25 వేల విలువ గల సెల్‌ఫోన్‌ను దొంగిలించిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డీఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తి షోరూమ్‌కు వచ్చి సెల్‌ఫోన్లు కొంటున్నట్లు నటించి డిస్‌ప్లేలో పెట్టిన సెల్‌ఫోన్‌ను దొంగిలించి పారిపోయాడు. ఆ తరువాత గమనించిన షోరూమ్ మేనేజర్ శ్రీనివాస్ నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని సీతారామస్వామి ఆలయంలో కొలువుదీరిన పర్వతవర్ధిని దేవి అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిహంత్రి రెడ్డి వారి శిష్య బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. అలాగే మయూరి డ్యాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన భరతనాట్యం చూపరులను కనువిందు చేసింది.



14న బౌద్ధ ధర్మ అంబేడ్కర్ మహోత్సవాలు


మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

లిబర్టీ: బౌద్ధ ధర్మ అంబేడ్కర్ మహోత్సవాలను ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ వెల్లడించారు. అంబేడ్కర్ ఆలోచన విధానంతో గౌతమ బుద్ధిని తాత్విక వెలుగులో పయనిస్తామని స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన లిబర్టీ కూడలి నుంచి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు బుద్ధ ధర్మ అంబేడ్కర్ మహోత్సవ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రదర్శన ప్రారంభమై అంబేడ్కర్ విగ్రహం వరకు చేరుకొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. భారత రత్న రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 14వ తేదీన బౌద్ధమతాన్ని స్వీకరించిన రోజని ఆయన గుర్తు చేశారు. పది లక్షలమంది సమక్షంలో నాగపూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించి గౌతమ్ బుద్ధుని తాత్విక వెలుగులో పని చేశారని కృష్ణస్వరూప్ గుర్తు చేశారు.

అసభ్య పోస్టులు పెడుతున్న నీల్ రాజును అరెస్ట్ చేయాలి

వరల్డ్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు రఘుముద్రి పీటర్


మాట్లాడుతున్న రఘుముద్రి పీటర్, బాధితురాలు ఎస్ఎస్ ప్రశాంతి

కాచిగూడ: సోషల్ మీడియాలో దళిత, క్రైస్తవ మహిళలు, పాస్టర్లపై అసభ్య పోస్టులు పెడుతూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వెటర్నరీ ఉద్యోగి నీల్ రాజును తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని వరల్డ్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు రఘుముద్రి పీటర్, బాధితురాలు ఎస్ఎస్ ప్రశాంతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునిల్, రఘుముద్రి నితిన్‌లతో కలిసి వారు మాట్లాడుతూ నీల్ రాజు అలియాస్ మామిడాల కనకరాజు సైకోగా మారి పాస్టర్లను, బిషప్‌లను, దళిత, క్రైస్తవ మహిళలను సోషల్ మీడియా యూ ట్యూబ్‌లలో సుమారు 335కు పైగా వీడియోలు పెట్టి అవమానించారని ఆరోపించారు. నీల్ రాజు, అతని అనుచరులపై పలు పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేసినా కూడా పోలీసులు అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రత్యక్ష దాడులకు పాల్పడుతూ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంకు చెందిన మేరీ అనే పాస్టరమ్మ విషయంలో తొలి వెలుగు చానల్ రిపోర్టర్ రఘుతో కలిసి నీల్ రాజు క్రైస్తవ మత విశ్వాసాలను హేళనగా అవమానించడం, అసభ్యంగా వీడియోలు పోస్టు చేశారని వారు పేర్కొన్నారు. నీల్ రాజును పశు సంవర్ధక శాఖలో ఉద్యోగం నుంచి తొలగించాలని, సోషల్ మీడియా నుంచి వీడియోలు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత క్రైస్తవ మహిళలు, బాధితులతో కలిసి డీజీపీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతామని వారు పేర్కొన్నారు.

అభినందన


కేక్ కట్ చేస్తున్న రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింఘ్వీ

లక్డీకాపూల్ : తెలంగాణ నుంచి రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన ఎంపీ అభిషేక్ సింఘ్వీని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి నివాసంలో ఎంపీ సింఘ్వీకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె. కేశవరావు, కంట్రీ క్లబ్ చైర్మన్ వై. రాజీవ్ రెడ్డి తదితర ప్రముఖులు కూడా హాజరయ్యారు.

చీరల పంపిణీ


చీరలు పంపిణీలో మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మిబాయి

బంజారాహిల్స్: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పారిశుద్ధ్య కార్మికులు సేవలు ఎనలేనివని జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మిబాయి అన్నారు. దసరా పండుగ సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని క్లీన్‌గా ఉంచేందుకు విధి నిర్వహణలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంచడంలో వారి పాత్ర కీలకమన్నారు. అలాంటి వారికి చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General public that, my clients **M/s. Kausthubam Constructions**, a Registered Partnership firm, vide registration number 734 of 2024, 2-3-655/8/B, Azad Nagar, Amberpet, Hyderabad, Telangana represented by its partners **1. Thirupathi Reddy Veluri, 2. Annapoorna Yerneni, 3. Shiva Shanker Rao Talloju, 4. Venu Gopal Vanaparthy** are intending to enter into a Development Agreement and purchase a part of the property mentioned below in the schedule, belonging to **1. Mr. Mirza Ali Athar** S/o. Mirza Gulam Ali Asgar, aged about 72 years, Occ: Business, R/o. 8-2-675/1, Road No. 13, Banjara Hills, Hyderabad; **2. Mr. Mirza Ali Akbar** S/o. Mirza Gulam ALi Asgar, aged about 69 years, Non resident Indian, working at Qatar, permanent R/o. 8-2-675/1, Road No. 13, Banjara Hills, Hyderabad; **3. Dr. Mirza Ali Askar** S/o. Mirza GUlam ALi Asgar, aged about 62 years, Occ: Medical Practitioner, R/o. CHicago, USA, Permanent Address: 8-2-675/1, Road No. 13, Banjara Hills, Hyderabad, **4. Mrs. Khadija Hasan** W/o. Dr. Hasan Ali Khan, aged about 65 years, Non resident Indian, presently residing at Kuwait, permanent R/o. 8-2-675/1, Road No. 13, Banjara Hills, Hyderabad who are the absolute owners and possessors of the said property.

Therefore any persons if they have any claim in respect there of by way of sale, agreement of Sale, Exchange, gift, mortgage, charge, trust, inheritance, possession, lease, lien, easement or any sort of encumbrance whatsoever are requested to inform the same in writing with relevant proofs to the office of the undersigned within 7 days from the publication of this Notice, failing which the claim or the claims in any of such persons will be considered to have been abandoned or forgone or waived and the above transaction and transfer will be completed.

SCHEDULE OF PROPERTY

All that the property bearing Municipal No. #8-2-675/1, which is about 1299 Sq yards, or 1086.5 Sq meters in Survey No. 129/12, situated at Banjara Hills Road No. 13, Shaikpet, Hyderabad and bounded as follows

NORTH: Road No. 13, Banjara Hills (proposed 50 feet wide)
SOUTH: House of Mirza Nazeer Baig
EAST: House of neighbour
WEST: House of Major Akbar Ali Khan

Sd/-
K.Sandeep Kumar, K. Jai Raj,
Advocates
12-7-125/1, Mettuguda, Secunderabad-17.
Mobile: 9502548778, 9464034460